• ఈ వారం విద్యలో..

| సోమవారం | మంగళవారం | బుధవారం | గురువారం | శుక్రవారం | శనివారం | ఆదివారం |
|---|---|---|---|---|---|---|
| జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ- హిస్టరీ | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ- పాలిటీ | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ – మ్యాథమెటిక్స్ | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ- కరెంట్ అఫైర్స్ | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ- ఎకానమీ | జనరల్ స్టడీస్/ఆర్ఆర్‌బీ – సైన్స్ | లెర్న్ ఇంగ్లిష్/ Learn English |
| IBPS Clerks - Numerical Ability | IBPS Clerks - Reasoning | IBPS Clerks - General English | JEE Main - Maths | JEE Main- Physics | JEE Main- Chemistry | General Studies- Current Affairs |

# భారత రాజ్యాంగంలో ఉన్న సమాఖ్య లక్షణం ఏది?



కొప్పుల మల్లేశం

అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఆర్ఆర్‌బీ
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

## భారత సమాఖ్య వ్యవస్థ

1. భారత రాజ్యాంగంలో 'సమాఖ్య' అనే పదం ఎక్కడ ఉంది?
   1) ఆర్టికల్–1 2) మొదటి షెడ్యూల్
   3) మొదటి భాగం 4) ఎక్కడా లేదు

జ. 4;
**వివరణ:** భారత రాజ్యాంగంలో సమాఖ్యకు సంబంధించిన అంశాలు ఉన్నప్పటికీ 'సమాఖ్య' అనే పదాన్ని ఎక్కడా పొందుపర్చలేదు. ఆర్టికల్–1 భారతదేశాన్ని 'రాష్ట్రాల ఐక్యత' (Union of States)గా పేర్కొన్నది. దీనిలో అంతర్గతంగా రాష్ట్రాలు అనే పదంలో సమాఖ్య అనే భావన ఉన్నప్పటికీ సమాఖ్య అనే పదం మాత్రం లేదు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం 1977లో కేంద్రానికి సమర్పించిన మెమోరాండంలో ఆర్టికల్–1లో ఉన్న 'రాష్ట్రాల ఐక్యత'ను తొలగించి 'సమాఖ్య'ను చేర్చాలని కోరింది.

2. భారత సమాఖ్య వ్యవస్థ ఏ దేశ సమాఖ్యను పోలి ఉంటుంది?
   1) అమెరికా 2) స్విట్జర్లాండ్
   3) కెనడా 4) ఆస్ట్రేలియా

జ. 3;
**వివరణ:** భారత సమాఖ్యకు భారత ప్రభుత్వ చట్టం–1935 ఆధారం అయినప్పటికీ ఇది కెనడా దేశ సమాఖ్యను పోలి ఉంటుంది. ఇది కెనడా దేశం లాగా సాధారణ పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్రాలు వాటి వాటి పరిధుల్లో పనిచేస్తూ సమాఖ్య లాగా కనిపిస్తుంది. అంటే వీటి మధ్య అధికార విభజన స్పష్టంగా కనిపిస్తుంది. కానీ అత్యవసర పరిస్థితుల్లో కేంద్రానికి సంపూర్ణ అధికారం ఉండటం వల్ల ఇది పూర్తిగా ఏకకేంద్ర ప్రభుత్వంగా కనిపిస్తుంది. అందుకే బీఆర్ అంబేడ్కర్ భారత సమాఖ్య వ్యవస్థను అవసరానికి అనుగుణంగా మారే సమాఖ్య అని వ్యాఖ్యానించారు.

3. భారత సమాఖ్య వ్యవస్థను 'సహకార సమాఖ్య' గా వ్యాఖ్యానించింది?
   1) కె.సి.వేర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
   3) మారిస్ జోన్స్ 4) పాల్ ఆపిల్ బీ

జ. 2;
**వివరణ:** భారత సమాఖ్య వ్యవస్థను 'సహకార సమాఖ్య' అని రాజనీతి పండితుడు గ్రాన్‌విల్ ఆస్టిన్ వ్యాఖ్యానించాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలనా, ఆర్థిక పరమైన అంశాల్లో పరస్పరం సహకరించుకుంటాయి. కాబట్టి సహకార సమాఖ్యగా పేర్కొన్నాడు.అదే విధంగా కె.సి.వేర్ భారత్‌ను 'అర్ధ సమాఖ్యగా వ్యాఖ్యానించగా; మారిస్ జోన్స్ 'బేరమాడే సమాఖ్య' అంటే; పాల్ ఆపిల్ బీ అనే పండితుడు భారత్ 'తీవ్ర మైన సమాఖ్య' వ్యవస్థగా పేర్కొన్నాడు.

4. కింది వాటిలో భారత రాజ్యాంగంలో ఉన్న సమాఖ్య లక్షణం ఏది?
   1) ద్విసభ విధానం
   2) అఖిల భారత సర్వీస్‌లు
   3) అవశిష్ట అధికారాలు
   4) ఏకీకృత న్యాయవ్యవస్థ

జ. 1;
**వివరణ:** ద్విసభా విధానం, ద్వంద్వ ప్రభుత్వం, అధికార విభజన, లిఖిత రాజ్యాంగం, రాజ్యాంగ ఔన్నత్యం, దృఢ రాజ్యాంగం అనేవి భారత సమాఖ్య వ్యవస్థ ప్రధాన లక్షణాలు. కేంద్రంలో శాసనాలు నిర్మించటానికి రెండు సభలు ఉంటే దానిని ద్విసభా విధానం అంటారు. భారతదేశంలో శాసన నిర్మాణ శాఖ అయిన పార్లమెంట్‌లో రెండు సభలు ఉంటాయి. దిగువ సభ అయిన లోక్‌సభ ప్రత్యక్షంగా ప్రజలకు బాధ్యత వహిస్తే, ఎగువసభ అయిన రాజ్యసభ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. అందుకే రాజ్యసభను రాష్ట్రాల సభ అని అంటారు.

5. భారత రాజ్యాంగంలో ఏ షెడ్యూల్‌లో అధికార విభజన గురించి ఉంది?
   1) 6 2) 7 3) 8 4) 9

జ. 2;
**వివరణ:** భారత రాజ్యాంగంలో 7వ షెడ్యూల్‌లో శాసనపరమైన అధికార విభజన గురించి ఉంది. ఇందులో అధికార విభజనను మూడు రకాలుగా మూడు జాబితాల్లో పొందుపర్చారు. అవి.
1) **కేంద్ర జాబితా:** ఇందులో ఉన్న అంశాలపై కేంద్రమే శాసనాలు నిర్మిస్తుంది. ప్రారంభంలో ఇందులో 97 అంశాలు ఉంటే ప్రస్తుతం 100 ఉన్నాయి.
2) **రాష్ట్ర జాబితా:** ఇందులో ఉన్న అంశాలపై శాసనం చేసే అధికారం రాష్ట్రానికే ఉంటుంది. ప్రారంభంలో ఈ జాబితాలో 66 అంశాలు ఉంటే ప్రస్తుతం 61 అంశాలు ఉన్నాయి.
3) **ఉమ్మడి జాబితా:** ఇందులో ఉన్న అంశాలపై కేంద్రం, రాష్ట్రాలు శాసనాలు రూపొందించవచ్చు. ప్రారంభంలో ఇందులో 47 అంశాలు ఉంటే ప్రస్తుతం 52 ఉన్నాయి.

6. కేంద్ర, రాష్ట్రాల మధ్య ఏ అంశంలో అధికార విభజన జరగలేదు?
   1) శాసన సంబంధాలు
   2) పరిపాలక సంబంధాలు
   3) ఆర్థిక సంబంధాలు
   4) న్యాయ సంబంధాలు

జ. 4;
**వివరణ:** భారత రాజ్యాంగంలో కేంద్ర–రాష్ట్రాల సంబంధాలను మూడు విభాగాల కింద విభజించారు. 11, 12వ భాగాలలో వీటిని పొందుపర్చారు. అవి
ఎ) శాసన సంబంధాలు (11వ భాగంలో) ఆర్టికల్ 245 నుంచి 255 వరకు
బి) పరిపాలనా సంబంధాలు (11వ భాగంలో ఆర్టికల్ 256 నుంచి 263 వరకు)
సి) ఆర్థిక సంబంధాలు (12వ భాగంలో ఆర్టికల్ 264 నుంచి 300 A వరకు)

7. అవశిష్ట అధికారాలపై శాసనాలు నిర్మించే అధికారం ఎవరికి ఉంటుంది?
   1) భారత పార్లమెంట్
   2) రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ
   3) స్థానిక ప్రభుత్వాలకు
   4) 1, 2 సరైనవి

జ. 1;
**వివరణ:** 7వ షెడ్యూల్‌లో ఉన్న కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాల్లో లేని అంశాలను అవశిష్ట అధికారాలు అంటారు. వీటిపై శాసనం చేసే అధికారం భారత పార్లమెంట్‌కు ఉంటుంది. ఆర్టికల్–248 అవశిష్ట అధికారాల గురించి తెలుపుతుంది. దీనిని కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు.

8. భారత రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ ప్రకారం అంతర్రాష్ట్ర నదీ జలాల ట్రిబ్యునల్‌ను



ఏర్పాటు చేస్తారు?
   1) 252 2) 254 3) 262 4) 264

జ. 3;
**వివరణ:** ఆర్టికల్ 262 ప్రకారం నదీ జలాల వివాద పరిష్కారానికై పార్లమెంట్ అంతర్రాష్ట్ర నదీ జలాల ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయవచ్చు. దీనికి అనుగుణంగా 1956లో అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టాన్ని చేశారు. ఇప్పటికి 8 ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేశారు. అవి. నర్మదా ట్రిబ్యునల్ (1969), కృష్ణా ట్రిబ్యునల్ (1969), గోదావరి ట్రిబ్యునల్ (1969), రావి–బియాస్ ట్రిబ్యునల్ (1986), కావేరి ట్రిబ్యునల్ (1971), కృష్ణా జలాలపై రెండో ట్రిబ్యునల్ (2004), వంశధార ట్రిబ్యునల్ (2010), మహాదమి ట్రిబ్యునల్ (2010).

@Venkey99

9. అంతర్రాష్ట్ర మండలిని తొలిసారిగా ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   1) 1950 2) 1956
   3) 1990 4) 1996

జ. 3;
**వివరణ:** కేంద్ర–రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారానికై, పరస్పర సహకారానికై అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలని ఆర్టికల్–263 తెలుపుతుంది. అంతర్రాష్ట్ర మండలిని భారత రాష్ట్రపతి ఏర్పాటుచేస్తే దీనికి పదవీరీత్యా ప్రధాన మంత్రి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తాడు. అన్ని రాష్ట్రా ముఖ్యమంత్రులు; ఢిల్లీ, పుదుచ్చేరి, జమ్మూ–కశ్మీర్ ముఖ్యమంత్రులు; శాసన సభలు లేని కేంద్రపాలిత ప్రాంతాల పాలకులు; ప్రధానమంత్రి నియమించే ఆరుగురు కేంద్ర మంత్రులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఆర్.వెంకట్రామన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు 1990లో తొలిసారిగా అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేశారు. ఆ సందర్భంలో భారత ప్రధాన మంత్రి వి.పి. సింగ్.

10. కింది వాటిలో రాజ్యాంగబద్ధమైంది ఏది?
   1) నీతి ఆయోగ్ 2) మండల సంఘాలు
   3) ఆర్థిక సంఘం 4) పైవన్నీ

జ. 3;
**వివరణ:** కేంద్ర–రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీకై అవసరమైన సూచనలు ఇవ్వడానికి ఆర్టికల్–280 ప్రకారం ఆర్థిక సంఘం ఏర్పడింది. ఇది రాజ్యాంగబద్ధమైంది. ఇందులో ఒక చైర్మన్, నలుగురు సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు. దీని పదవీకాలం ఐదేళ్లు. కె.సి. నియోగి మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ కాగా; ఎన్.కె. సింగ్ ప్రస్తుత 15వ ఆర్థిక సంఘం చైర్మన్. నీతి ఆయోగ్, మండల సంఘాలు రాజ్యాంగేతర సంస్థలు నీతి ఆయోగ్ కేంద్ర కేబినెట్ ఉత్తర్వు ద్వారా 2015 జనవరి 1న అమలులోకి వచ్చింది. పార్లమెంట్ చట్టం ద్వారా 1956లో 5 మండల సంఘాలు ఏర్పడితే, 1971లో ఆరో మండల సంఘం ఏర్పడింది.

11. బారత రాష్ట్రపతి వద్ద ఉండే నిధి/ఖాతా పేరేమిటి?
   1) భారత సంఘటిత నిధి
   2) భారత ఆగంతుక నిధి
   3) భారత ప్రభుత్వ ఖాతా 4) పైవేవీ కావు

జ. 2;
**వివరణ:** రాజ్యాంగంలోని ఆర్టికల్–267 ప్రకారం ఏర్పడిన భారత ఆగంతుక నిధి రాష్ట్రపతి వద్ద ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు, క్షామం వంటి అత్యవసర సందర్భాల్లో అయ్యే వ్యయాన్ని భరించడానికి రాష్ట్రపతి వద్ద ఉన్న ఈ ఖాతా నుంచి చెల్లిస్తారు. దీని నుంచి చెల్లించే చెల్లింపులకు పార్లమెంట్ అనుమతిని తర్వాత పొందవచ్చు. 1950లో ఆగంతుక నిధి చట్టం ప్రకారం 15 కోట్లతో దీనిని ప్రారంభించారు. రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ఆగంతుక నిధి రాష్ట్ర గవర్నర్ ఆధీనంలో ఉంటుంది.

12. మొదటి పరిపాలనా సంస్కరణల కమిషన్ చైర్మన్ ఎవరు?
   1) కె.హనుమంతయ్య
   2) మొరార్జీ దేశాయ్
   3) పి.వి. రాజమన్నార్
   4) ఎమ్.సి. సెతల్వాడ్

జ. 2;
**వివరణ:** పరిపాలన రంగంలో సూచనలు చేయడానికి 1966లో మొరార్జీ దేశాయ్ నాయకత్వంలో మొదటి పరిపాలనా సంస్కరణల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1967లో మొరార్జీ దేశాయ్ ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక దీనికి రాజీనామా చేశారు. ఆ సందర్భంలో దీనికి కె.హనుమంతయ్య అధ్యక్షత వహించారు. 1970లో ఈ కమిషన్ సమర్పించిన నివేదికకు తుది రూపం ఇవ్వడానికి ఎం.సి. సెతల్వాడ్ నేతృత్వంలో నిపుణుల కమిటీని వేశారు. ఈ కమిటీ 20 నివేదికలతో 581 సూచనలు చేసింది.

13. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలకై 1977లో కేంద్రానికీ మెమోరాండం సమర్పించిన రాష్ట్రం?
   1) పశ్చిమ బెంగాల్ 2) కేరళ
   3) తమిళనాడు 4) మహారాష్ట్ర

జ. 1;
**వివరణ:** పశ్చిమ బెంగాల్‌లో 1977లో అధికారంలోకి వచ్చిన సీపీఎం పార్టీ (జ్యోతిబసు ముఖ్యమంత్రి) రాష్ట్రాలకు మరిన్ని అధికారాలకై కేంద్ర ప్రభుత్వానికి ఒక మెమోరాండం సమర్పించింది. అఖిల భారత సర్వీస్‌లను రద్దు చేయాలి; కేంద్ర ఆదాయంలో రాష్ట్రాలకు 75 శాతం వాటా ఇవ్వాలి; ఆర్టికల్ 356, 357, 360లను రద్దు చేయాలని మొదలగు సూచనలు చేసింది.

14. కేంద్ర, రాష్ట్ర సంబంధాల పునఃపరిశీలనకై ఆర్.ఎస్. సర్కారియా కమిషన్‌ను నియమించినప్పుడు భారత ప్రధాని ఎవరు?
   1) మొరార్జీ దేశాయ్ 2) చరణ్ సింగ్
   3) ఇందిరా గాంధీ 4) రాజీవ్ గాంధీ

జ. 3;
**వివరణ:** కేంద్ర–రాష్ట్ర సంబంధాల పునఃపరిశీలనకై 1983లో ఇందిరా గాంధీ (కాంగ్రెస్) ప్రభుత్వం రంజిత్ సింగ్ సర్కారియా కమిషన్‌ను నియమించింది. ఇది రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 1987లో 247 సిఫార్సులతో తన నివేదికను సమర్పించింది. ఈ కమిషన్‌కు సర్కారియా చైర్మన్ కాగా ఎస్.ఆర్. సేన్, బి. శివరామన్‌లు ఇతర సభ్యులు.

15. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కల్పించాలని ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం చేసిన రాజకీయ పార్టీ?
   1) పంజాబ్ కాంగ్రెస్ పార్టీ
   2) అకాలీదళ్ పార్టీ 3) నేషనల్ కాన్ఫరెన్స్
   4) లోక్‌మంచ్

జ. 2;
**వివరణ:** పంజాబ్‌లోని అకాలీదళ్ పార్టీ 1973లో ఆనంద్‌పూర్ సాహెబ్ గ్రామం వద్ద సమావేశమై రాష్ట్రాలకు మరింత అధికారం కల్పించాలని తీర్మానం చేసింది. ఇందులో ముఖ్యమైంది రక్షణ, విదేశీ వ్యవహారాలు, రైల్వేలు, కరెన్సీ, తంతి తపాలా మినహా మిగిలిన కేంద్ర జాబితాలోని అంశాలన్నింటిని రాష్ట్ర జాబితాలోకి మార్చాలని తీర్మానించింది.

16. కేంద్ర–రాష్ట్ర సంబంధాల పునఃపరిశీలనకై ఎం.ఎం.పూంచి కమిషన్‌ను ఏ ప్రభుత్వం నియమించింది?
   1) ఎన్‌డీఏ ప్రభుత్వం
   2) నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం
   3) యూపీఏ ప్రభుత్వం
   4) యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం

జ. 3;
**వివరణ:** మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2007లో కేంద్ర–రాష్ట్ర సంబంధాల పునఃపరిశీలనకై మదన్ మోహన్ పూంచి నేతృత్వంలో మరో నలుగురు సభ్యులతో కమిషన్‌ను నియమించింది. ఇది 2010లో 7 అధ్యాయాలతో 273 సిఫార్సులతో ఒక విస్తృతమైన నివేదికను సమర్పించింది. భారతదేశ సమైక్యతకు, సమగ్రతకు 'సహకార సమాఖ్య వ్యవస్థ' అవసరమని సూచించింది.

17. సాధారణంగా రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనం చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుంది. కానీ కొన్ని ప్రత్యేక సందర్భాల్లో రాష్ట్ర జాబితాలోని అంశాలపై కూడా శాసనం చేసే అధికారాన్ని కేంద్రానికి కల్పిస్తున్న ఆర్టికల్స్?
   1) 245, 246, 247, 248
   2) 249, 250, 252, 253
   3) 256, 257, 258, 259
   4) 260, 261, 262, 263

జ. 2;
**వివరణ:** ఆర్టికల్–249 ప్రకారం జాతీయ ప్రయోజనం దృష్ట్యా రాజ్యసభ 2/3వ వంతు మెజారిటీతో రాష్ట్ర జాబితాలోని అంశాలపై కూడా శాసనం చేయమని కోరితే పార్లమెంట్ శాసనం చేస్తుంది.
ఆర్టికల్–250 ప్రకారం అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు కూడా రాష్ట్ర జాబితాలోని అంశంపై కూడా పార్లమెంట్ చట్టం చేస్తుంది.
ఆర్టికల్–252 ప్రకారం రెండు లేదా ఎక్కువ రాష్ట్రాలు వారి ఉమ్మడి ప్రయోజనం కోసం రాష్ట్ర జాబితాలోని అంశంపై కూడా చట్టం చేయమని పార్లమెంట్‌ను కోరవచ్చు.
ఆర్టికల్–253 ప్రకారం అంతర్జాతీయ ఒప్పందాల అమలుకు రాష్ట్ర జాబితాలోని అంశం మీద కూడా పార్లమెంట్ చట్టం చేస్తుంది.

# How many persons are sitting in a line?



*Y. Arunveera Kumar*
*Subject Expert*
*IACE*




## MODEL QUESTIONS

***Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:***

A certain number of persons are sitting in a line. All are facing towards North. They like different colors. Bharathi sits 2nd to the right of Roja, who likes red color. Bharathi sits immediate left of Vijay, who likes White color. Four persons are sitting between the persons who like White and Black colors. Pawan sits 4th from an extreme end. Seven persons are sitting between Pawan and the person who like Black color. There are as many persons to the right of the person who likes Pink color as left of Roja. Teju sits immediate left of Bharathi and is 3rd from extreme right end.

**1.** Which of the folowing color Pawan likes?
a) Black b) White
c) Red d) Pink
e) Can't be determined

**2.** How many persons are sitting in a line?
a) 16 b) 17 c) 18
d) 19 e) None of these

**3.** Who among the following person sits at an extreme end?
a) Roja b) Teju
c) Bharathi d) Vijay
e) Can't be determined

4. Who among the following person sits at exactly in the middle of the line?
a) Pawan b) Bharathi
c) Roja d) Vijay
e) Can't be determined

**5.** Four of the following five are alike in certain way based from a group, find the one which does not belong to that group?
a) Pawan b) Bharathi
c) Roja d) Vijay e) Teju

***Directions (Q.No.6-10): Following questions are based on the five three - digit given below.***

**519 328 746 495 837**

**6.** If half of the second highest number is subtracted from the third highest number, what will be the value?
a) 156 b) 314
c) 213 d) 146
e) None of these

**7.** If the positions of the first and the third digits in each of the numbers are interchanged, which of the following will be the second digit of the lowest number?
a) 1 b) 2 c) 4
d) 9 e) 3

**8.** If in each number the third digit becomes the first digit, the first digit becomes the second digit and the second digit becomes the third digit, which of the following will be the third digit of the lowest number?
a) 1 b) 2 c) 4
d) 9 e) 3

**9.** Which of the following represents the difference between the first and the second digits of the second highest number?
a) 4 b) 1 c) 3
d) 5 e) None of these

**10.** If '1' is subtracted from the third digit of each number and '1' is added to the first digit of each number, which of the following will be the sum of the second and third digits of the second lowest number?
a) 13 b) 9
c) 8 d) 6
e) None of these

***Directions (Q.No.11-15): Study the following information carefully and answer the questions given below:***

Eight persons Akshay, Dev, Gautum, Hritik, Jagat, Karan, Lohit and Nakul graduated from college X on the same day i.e. on 5th June but in different years viz. 1977, 1981, 1983, 1989, 1990, 1995, 1998 and 1999 not necessarily in the same order. Make all the calculations as on 5th June 2019. Number of persons who graduated before Gautum was equal to the number of persons who graduated after Akshay. Lohit graduate 1 year before Hritik. 3 persons graduate between Hritik and Jagat. Nakul graduated 4 years before Karan. Dev did not graduate in 1990. Gautum graduated before Akshay.

@Venkey99

**11.** How many persons graduated after Akshay?
a) None b) 1
c) 2 d) 3
e) Cannot be determined

**12.** In which of the following years did Dev graduate?
a) 1977 b) 1981
c) 1983 d) 1989
e) 1998

**13.** How many persons graduated between Gautum and Lohit?
a) None b) 1
c) 2 d) 3 e) 4

**14.** In which of the following years did Gautum graduate?
a) 1977 b) 1990
c) 1983 d) 1981
e) Cannot be determined

**15.** Who among the following graduated immediately after Dev?
a) Karan b) Jagat
c) Gautum d) Lohit
e) Hritik

***Directions (Q.No.16-20): Study the following information carefully and answer the questions given below:***

In a certain code language
"Poem Flower FlyAround" is written as "E6 S6 N4 Z3",
"Poetry Object Delight Cute" is written as "U7 F4 Z6 U6",
"Tale Fairy Reality Differ" is written as "Z7 S6 F4 Z5",

**16.** What is the code for 'Bharathi' in the given code language?
a) B7 b) N5 c) H4
d) J8 e) None of these

**17.** What is the code for the word 'Beauty Thought' in the given code language?
a) Z6 U6 b) C6 U7
c) Z7 U7 d) Z6 U7
e) None of these

**18.** If the code for the words 'Ultimate happiness _____' is coded as 'F8 T9 M4' in the coded language then what will be the missing word?
a) Soul b) Mind
c) Surround d) Goal
e) Both a and d

**19.** What is the code for 'Tomorrow' in the given code language?
a) U7 b) D7 c) X8
d) X7 e) None of these

**20.** What is the code for 'Sakshi' in the given code language?
a) U7 b) J6 c) X8
d) X7 e) None of these

***Directions (Q.No.21-23): Study the following information carefully and answer the questions given below:***

There are seven members in a family spanned across three generations. Kiran is the son of Siva. Tarun is the son of Alekhya. Raju is the father-in - law of Alekhya. Siva is the brother -in - law of Kavitha. Banu has only one child but it is not Kavitha. Either both or none of the parents of a person are alive. Alekhya does not have a brother. Banu is not married to Alekhya.

**21.** How is Kavitha related to Tarun?
a) Mother b) Father
c) Grandmother d) Aunt
e) Uncle

**22.** Which of the following is true about Kiran and Tarun?
a) Kiran is the paternal uncle of Tarun
b) Kiran is the cousin of Tarun's mother
c) Kiran and Tarun are cousins
d) Kiran is the cousin of Tarun's father
e) Kiran and Tarun are siblings

**23.** How is Banu related to Alekhya?
a) Sister - in - law
b) Sister of mother-in-law
c) Mother - in - law
d) Brother - in - law
e) Sister of father- in -law

***Directions(Q.No.24-25):In each of the questions below are given some statements followed by two conclusions. You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements disregarding commonly known facts.Give answer as:***

a) If only conclusion I follows
b) If only conclusion II follows
c) If either conclusions I or II follows
d) If neither conclusion I nor II follows
e) If both conclusions I and II follows.

**24.** *Statements:*
Only a few Mango is Apple.
All wood is Apple.
No Grapes is Mango.
*Conclusions:*
I. Some Apple is Grapes
II. No Apple is Grapes.

**25.** *Statements:*
All Yellow is Pink.
No Green is Blue.
Few Green is Yellow.
*Conclusions:*
I. Some Blue being Pink is a possibility
II. No Blue is Pink.

## KEY WITH SOLUTIONS

***(1-5)***

**1) d; 2) b; 3) d; 4) e; 5) d**

| | | | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | Pawan | | | | | | | | | | Roja | Teju | Bharathi | Vijay |
| | | | Pink | | | | | | | | Black | | Red | | | White |

***(6-10)***

**6.** **d;** Half of the second highest number is 746/2 = 373
Third highest number is 519 = 519-373=146

**7.** **d;** Lowest number is 594, second digit is 9.

**8.** **d;** 1st 2nd 3rd becomes as 3rd 1st 2nd
Third digit of the lowest number is 594 ⇒ 459 ⇒ 9

**9.** **c;** Second highest number is 746 ⇒ 7–4=3

**10.** **a;**

| | | | | |
|---|---|---|---|---|
| 519 | 328 | 746 | 495 | 837 |
| 618 | 427 | 845 | 594 | 936 |

Second lowest number is 594 ⇒ 9+4=13.

***(11-15)***

**11) b; 12) c; 13) b; 14) d; 15) d**

| YEAR | PERSON |
|---|---|
| 1977 | Jagat |
| 1981 | Gautum |
| 1983 | Dev |
| 1989 | Lohit |
| 1990 | Hritik |
| 1995 | Nakul |
| 1998 | Akshay |
| 1999 | Karan |

***(16-20)***

**16) d; 17) d; 18) e; 19) c;**
**20) b ;** SAKSHI

| J | 6 |
|---|---|
| Letter immediate after the last letter of the word. | Total number of letters in the word. |

***(21-23)***

**21) d; 22) e; 23) c;**




***(24-25)***

**24) c;**




**25) a;**

